# Department of Commerce

Date : 23-12-2023

**Name of the Program**: National Consumers Day

Resource Persons: Sri.T.Naga Seshu, Senior Advocate, AP State High Court and Sri A.Bhaskar, Senior Advocate, Bar Council, Kothapeta

Brief Report: The department of Commerce in association with NSS organised National Consumers Day on 23-12-2023. Resource persons namely Sri.T.Naga Seshu, Senior Advocate, AP State High Court and Sri A.Bhaskar, Senior Advocate, Bar Council, Kothapeta delivered a productive talk about consumer rights. Students got awareness about product safety and quality. It was a highly beneficial session for participants followed by prize distribution to the winners of essay writing, elocution and quiz competitions respectively






## రావులపాలెం డిగ్రీ కళాశాలలో వినియోగదారుల దినోత్సవం

రావులపాలెం, కోస్తా వాణి ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం డిగ్రీ కళాశాల నందు ఆదివారం వినియోగదారుల దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ చప్పిడి కృష్ణ అధ్యక్షతన జరిగింది. వినియోగదారుల రక్షణ చట్టంపై కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు బిపియస్ రెడ్డి , ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్ అరుణ్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (అమరావతి )హైకోర్టు సీనియర్ న్యాయవాది, టీ, నాగ శేషు., కొత్తపేట బార్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది ఏ. భాస్కర్ విచ్చేసి విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో జీవిస్తున్న ప్రతి వ్యక్తి కూడా వినియోగదారుడే అని, ఈ వినియోగదారులకు "వినియోగదారుల రక్షణ చట్టం" రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు, ఈ చట్టంపై ప్రజలలో అవగాహన చాలా అవసరమని, ప్రస్తుత సమాజంలో వివిధ రకాల అడ్వర్టైజ్మెంట్లు, ఆఫర్లు ,ఒకటి కొంటే ఒకటి ఫ్రీ ,క్యాష్ బ్యాక్, డిస్కౌంట్లు మొదలగునవి వినియోగదారులను ప్రభావితం చేస్తున్నాయన్నారు,తూనికలు, కొలతలు ,కల్తీ పదార్థాలు, మొదలగు వాటి మీద వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని, వస్తు వినియోగంలో వినియోగదారునికి ఏ విధమైన నష్టం వాటిల్లినచో ,జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ,కూడా చట్టాలు పనిచేస్తున్నాయని వాటికి ఫిర్యాదు చేసి చట్టప్రకారం నష్టపరిహారం పొందవచ్చన్నారు. వస్తువు కొనేముందు ఆ వస్తువు యొక్క తయారీ తేదీ, చివరి తేదీ, నాణ్యత, వంటివి సరిచూసుకొని కొనుక్కోవాలని అట్లా ప్రతి ఒక్కరు చేసినచో ఏ విధమైన సమస్యలు వినియోగదారునికి రావని, ఏ సమస్య వచ్చినా వినియోగదారుల చట్టం ముందు ఫిర్యాదు చేయాలని, తద్వారా చట్ట ప్రకారం న్యాయం జరుగుతుందని చెప్పారు. తదనంతరం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం ,క్విజ్ ,పోటీలు లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, దుర్గాదేవి, ప్రసాద్, యువరాజ్, హరిబాబు, సిద్ధార్థ, రాజేంద్ర ,పూజ, హేమలత , సౌజన్య, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.



# వినియోగదారుల చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి

రావులపాలెం: ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని వినియోగదారుల రక్షణ చట్టంపై కామర్స్ అధ్యాపకుడు టీపీఎస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చప్పిడి కృష్ణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది, టి.నాగేష్, కొత్తపేట బార్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది ఎ.భాస్కర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో జీవిస్తున్న ప్రతి వ్యక్తి కూడా వినియోగదారుడే అన్నారు. వినియోగదారులకు 'వినియోగదారుల రక్షణ చట్టం' రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన చాలా అవసరమని, ప్రస్తుత సమాజంలో వివిధ రకాల అడ్వర్టైజ్మెంట్లు, ఆఫర్లు, ఒకటి కొంటే ఒకటి ఫ్రీ, క్యాష్ బ్యాక్, డిస్కౌంట్లు మొదలగునవి వినియోగదారులను ప్రభావితం చేస్తున్నాయని, తూనికలు, కొలతలు, కల్తీ పదార్థాలు, మొదలగు వాటి మీద వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వస్తు వినియోగంలో వినియోగదారునికి ఏ విధమైన నష్టం వాటిల్లినా, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో కూడా చట్టాలు పనిచేస్తున్నాయన్నారు. వాటికి ఫిర్యాదు చేసి చట్టప్రకారం నష్టపరిహారం పొందవచ్చని, వస్తువు కొనేముందు ఆ వస్తువు యొక్క తయారీ తేదీ, చివరి తేదీ, నాణ్యత, వంటివి సరిచూసుకొని కొనుగోలు చేయాలని సూచించారు. తద్వారా ఏ విధమైన సమస్యలు వినియోగదారునికి రావని, ఏ సమస్య వచ్చినా వినియోగదారుల చట్టం ముందు ఫిర్యాదు చేయాలన్నారు. దీంతో చట్ట ప్రకారం న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, దుర్గాదేవి, ప్రసాద్, యువరాజ్, హరిబాబు, సిద్దార్థ, రాజేంద్ర, పూజ, హేమలత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న న్యాయవాదులు, ఉపాధ్యాయులు







GOVERNMENT DEGREE COLLEGE
RAVULAPALEM


GOVERNMENT DEGREE COLLEGE
RAVULAPALEM


GOVERNMENT DEGREE COLLEGE
RAVULAPALEM


GOVERNMENT DEGREE COLLEGE
RAVULAPALEM


GOVERNMENT DEGREE COLLEGE
RAVULAPALEM


GOVERNMENT DEGREE COLLEGE
RAVULAPALEM